
# దిష్టిబొమ్మ

సామ్రాట్



"ఒక మందు సీసా ఇవ్వండి...!" బార్ షాపు కుర్రాడు యథాలాపంగా తిరిగాడు వచ్చిన కస్టమర్ వైపు. ఎదురుగా నిల్చుని వుంది ఓ పాతికేళ్ళ వయసున్న స్త్రీ.

"ఏం కావాలి?" నమ్మలేనట్టుగా అడిగాడు బార్ షాపువాడు.

"ఒక మందు సీసా కావాలి...!" బెరుకుగా అతడివైపు చూస్తూ అందామె.

"ఏం మందు కావాలి...? బ్రాందీయా, విస్కీయా, రమ్, జిన్, ఏది కావాలి...?" ఆమెను నఖశిఖ పర్యంతం చూస్తూ అడిగాడు షాపు కుర్రాడు.

ఆమె అయోమయంగా చూసింది ఆ కుర్రాడి వైపు. ఆ కుర్రాడి వెనకాల ఉన్న షెల్ఫ్‌లో ఉన్న ఓ రకం రమ్ బాటిల్ వైపు చూపిందామె.

"ఓల్డ్ మాంక్ రమ్...!" అన్నాడు ఆ కుర్రాడు. ఆ బాటిల్ తీసి కౌంటర్ మీద పెట్టా.

"ఎంతివ్వాలి...?" కొంగు ముడిలో దాచిన డబ్బు తీస్తూ అందామె.

"డబ్బుదేముందిలే...! ఇక్కడే తాగుతావా...? ఇంట్లో తాగుతావా...?" వెకిలి చూపులు చూస్తూ అడిగాడు షాపువాడు.

"మాటలు తిన్నగా రానీయ్...!" అంటూ వంద నోటు తీసి వాడికిచ్చింది. సీసాని చేత్తో పట్టుకుని అక్కడ్నుంచి బయల్దేరింది. వెనక నుంచి షాపువాడు అరుస్తున్నాడు- "రేపు మళ్ళీ వచ్చి చిల్లరట్టుకెళ్ళు. వస్తావ్‌గా...!" అంటూ అవేవీ పట్టించుకోకుండా గబగబా నడుస్తోందామె.

రోడ్డు మీద కొందరు మాత్రం ఆమె చేతిలో వున్న రమ్ బాటిల్‌ని చూసి ఆమె వంక ఆశ్చర్యంగా చూడసాగారు.

ఇంటికి చేరుకుందామె- ఇంట్లో ఆమె భర్త మంచంలో వెల్లకిలా పడుకుని తదేకంగా ఇంటి వాసాలకేసి చూస్తున్నాడు. నాలుగేళ్ళ పాప చంచల్ ఆకలికి తట్టుకోలేక ఏడుస్తోంది.

"ఏమండీ...! ఇదిగోండి మందు సీసా...! తీసుకోండి...! తాగండి! మనింట్లోనే తాగండి...! ఇంకెప్పుడూ కూడా బయట తాగనని ఒట్టేయండి. మీ కష్టం నా కష్టం కాదా? మీరెప్పుడు కావాలంటే అపుడు నేను మీకు మందు సీసా తీసుకొచ్చి ఇస్తాను...! మీరు బయట తాగకూడదు!" అంటూ భర్త ముందు సీసా, గ్లాసు తెచ్చి పెట్టింది. వాటిని చూసి చటుక్కున లేచి కూర్చున్నాడు సుందరమూర్తి.

"భాగ్యం...! నువ్వెంత మంచి దానివి? నేనే పాపిష్టివాడ్ని! నిన్ను ఇబ్బంది పెడుతున్నాను. నీ మీద ఒట్టు భాగ్యం. ఇంకెప్పుడూ బార్‌లలో తాగను. నాకు తెల్సు భాగ్యం. నేను బార్‌లో తాగితే పేకాట ఆడ్తానని, ఆడితే డబ్బులు పోగొట్టుకుంటానని...అందుకే నువ్వు నా కష్టం చూడ్లేకే నువ్వే స్వయంగా వెళ్ళి మందు బాటిల్ కొనుక్కొచ్చావని...! నా మంచి భాగ్యం..." అంటూ నవ్వాడు సుందరమూర్తి. అప్పటికే అతని చేతులు గబగబా ఒక పెగ్గు కలిపాయి. గ్లాసెత్తి గటగటా తాగేశాడు. అరగంటలో బాటిల్ ఖాళీ చేసేశాడు సుందరమూర్తి. చంచల్ ఇంకా ఏడుస్తూనే వుంది "మమ్మీ! ఆకలేస్తోంది మమ్మీ!" అంటూ. మంచంలో తెలివి లేకుండా పడి వున్నాడు సుందరమూర్తి. అతడ్ని చూసి చంచల్‌ని వంటింట్లోకి లాక్కుపోయింది భాగ్యం-సుందరమూర్తి భార్య.

* * *

సుందరమూర్తి జిల్లా కలక్టరేట్‌లో అప్పర్ డివిజినల్ క్లర్క్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఐదేళ్ళ క్రితం భాగ్యంతో అతని వివాహం జరిగింది. పెళ్ళయిన తరువాత చంచల్ పుట్టాక కూడా సుందరమూర్తికి ఎటువంటి చెడలవాట్లు ఉండేవికావు. చంచల్‌కి మూడేళ్ళ వయసప్పుడు అతనికి పేకాట అలవాటయింది. అందులో చేతి రిస్ట్‌వాచి కూడా కోల్పోయాడు. డబ్బు సరేసరి. దానికి తోడు తాగుడికి అలవాటు పడ్డాడు.

అతని భార్య భాగ్యం ఇవన్నీ గమనిస్తూనే వుంది. కానీ ఆమెకు భర్తంటే చెప్పలేనంత గౌరవం, అభిమానం. ఆయనకి పాపం ఏవో బాధలు, బాధ్యతలు ఎక్కువై ఆఫీసులో పని వత్తిడి ఎక్కువై ఇలా తాగి బాధ పడుతున్నారని, అలా బయట తాగడం వల్ల నలుగురిలో నవ్వుల పాలు కావడం కంటే ఆ తాగేదేదో ఇంట్లోనే తాగితే అటు బాధా తీరుతుందీ, ఇటు నవ్వుల పాలు కావడమూ తప్పుతుందని అనుకుంది.

భార్య అమాయకత్వం తనకు అనుకూలంగా మారడంతో సుందరమూర్తి ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. భార్యను ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తూ బాధ్యతారహితంగా ప్రవర్తిస్తూ కాలాన్ని నెట్టుకొస్తున్నాడు.

చంచల్‌కి ఐదేళ్ళు రాకముందే శీతల్ పుట్టింది వాళ్ళకి. చంచల్ చదువుతున్న స్కూల్లోనే చదువుతోంది అమృత. ఆ పాప కూడా చంచల్ క్లాసుమేటే. అమృత తల్లిదండ్రులు లంచ్ టైంలో అమృతకి లంచ్ తినిపించడానికి స్కూల్‌కి వస్తుంటారు. అమృత వాళ్ళ నాన్న పాన్‌షాప్ నడిపిస్తాడు. లంచ్ టైంకి తన భార్యను తీసుకుని అమృత స్కూల్‌కెళ్ళి ఆ పాపకి భోజనం చేయిస్తారు. చంచల్‌కి లంచ్ తినిపించడానికి భాగ్యం వెళ్తుండేది. అలా వారికి పరిచయం ఏర్పడింది.

ఒక రోజు చంచల్‌కి మధ్యాహ్నానికి లంచ్ తీసుకురావడం లేటయింది భాగ్యానికి. ఆ రోజుకు అమృత వాళ్ళ పేరెంట్స్ చంచల్‌కి కూడా లంచ్ చేయించారు. ఒకటి రెండు సార్లు అమృత పేరెంట్స్ చంచల్ వాళ్ళింటికి వెళ్ళొచ్చారు. వాళ్ళ మధ్య ఫ్యామిలీ ఫ్రెండ్షిప్ మొదలయింది.


సుందరమూర్తి ఒక విధంగా చూస్తే చాలా మర్యాదస్తుడిలా బిహేవ్ చేస్తాడు. కానీ ఈ మధ్య అతగాడి తాగుడు మరింత ఎక్కువైపోయింది. తన జీతం డబ్బులేవీ కూడా ఇంటికి అందకుండా తాగుడికి ఖర్చు చేయసాగాడు. భాగ్యం ఇదంతా చూస్తూ కూడా అటు భర్తకి ఇబ్బంది కల్గించకుండా ఇటు నల్గురిలో తమ కుటుంబ పరిస్థితి చర్చనీయాంశం కాకుండా ఉండేందుకు శతవిధాలా ప్రయత్నించసాగింది. ఫలితంగా తను పస్తులుండడమే గాక ఈ మధ్య చిన్నారి పిల్లలైన చంచల్ శీతల్‌ను కూడా రోజుకి ఒక పూటకి మాత్రమే తిండి పెట్టగలుగుతోంది.

అభిమానవంతురాలైన భాగ్యం అటు తన తల్లిదండ్రులతోనూ ఇటు తన భర్త వారి తరపు వారితోనూ తన కుటుంబ పరిస్థితి ఏనాడూ వివరించలేదు. సుందరమూర్తి తాగుడులో ఏమాత్రం తేడా లేదు. ఇప్పుడతనికి ఇల్లే బార్‌గా మారింది. భర్తని నిరుత్సాహపరచడం ఇష్టం లేని భాగ్యం ఇపుడు మళ్ళీ గర్భం ధరించింది.

* * *

"చూడు భాగ్యా...! ఏమిటి నువ్వు చేసిన పని? నీకేమయినా మతి పోయిందా? మళ్ళీ వేవిళ్ళా? ఇప్పటికే ఇద్దర్ని కన్నావ్...చాల్లేదా?" నిష్ఠూరమాడింది అమృత వాళ్ళ అమ్మ కౌసల్య.

"నేనేం చేయనొదినా...ఆయన్ని వద్దంటే





## ఐశ్వర్యకు నాకు పోటీనా?

ఒక పక్క సల్మాన్‌ఖాన్ తనను ఐస్‌తో పోలుస్తాడని మురిసిపోతూనే దియామిర్జా, మరో పక్క 'నేను ఐశ్వర్య అంత అందగత్తెను కాను, ఆమె అందం మరొవరికీ రాదు' అని ఆకాశానికి ఎత్తేస్తోంది. ఐస్‌తో పోల్చడం నాకు సంతోషంగానే ఉన్నా, ఐశ్వర్య అందానికి నా అందానికీ పోటీ పెట్టడం మాత్రం బాగాలేదు' అంటోంది. ఈ సోదంతా ఎందుకంటే, ఐస్‌ను కాకాపట్టి మళ్ళీ ఐస్‌ను, సల్మాన్‌ను ఒకటి చెయ్యాలనేనట. ఇంతకి ఈవిడగారికి అంత ఇంట్రెస్ట్ ఎందుకో తెలుసా? మరేం లేదు అలా చెయ్యకపోతే ఐస్ కెరీర్‌లాగా, తన కెరీర్‌ను సల్మాన్ నాశనం చేసే ప్రయత్నం చేస్తాడని, దియాకు భయం పట్టుకున్నట్లుంది. పూర్ దియా!

ఊర్కోరు...అబ్బాయి కావాలి అంటారు. ఈసారయినా అబ్బాయి పుడితే ఆయన కోరికా తీరుతుంది. నాకీ శ్రమా తప్పుతుంది" అంటున్న భాగ్యాన్ని చూస్తే కౌసల్యకి ఏం చెప్పాలో ఏమని చెప్పాలో తోచలేదు.

రెండు కుటుంబాల మధ్యన ఉన్న స్నేహానికి పునాది చంచల్ మరియు అమృతలయితే వాళ్ళ తల్లులయిన భాగ్యం, కౌసల్యలు కూడా ఆ స్నేహ సౌధాన్ని తీర్చి దిద్దారు. భాగ్యం, కౌసల్య మాటల వల్ల కొద్దిగా జ్ఞానోదయం తెచ్చుకుంది. ఆమె కుటుంబ పరిస్థితులు అందుకు దోహదపడ్డాయి కూడా. సుందరమూర్తి భాగ్యలకు మూడో మారు కూడా అమ్మాయే పుట్టింది. సుందరమూర్తి మొహం చాటేశాడు. భాగ్యం మీద అగ్గిమీది గుగ్గిలం అయ్యాడు. భర్తకి అసంతృప్తి కల్గించిన ఆ మూడో అమ్మాయికి పాలివ్వడానికి కూడా నిరాకరించింది భాగ్యం.

చూడ్డానికి వెళ్ళిన కౌసల్య, ఆమె భర్త దశరథం ఈ విడ్డూరానికి ముక్కున వేలేసుకున్నారు.

"అదేంటి చెల్లాయ్...! ఆయన తన సంపాదనని అలా ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతూ తాగుడికి బానిసైపోయి నిన్ను తన బానిసని చేసి ఆడిస్తుంటే నువ్వు అతని అడుగులకి మడుగులొత్తుతూ ఎందుకిలా మీ పిల్లల్ని అశ్రద్ధ చేస్తున్నారు? ఇప్పటికే ఇద్దరాడపిల్లలు. దానికి తోడు మూడవ కాన్పులోనూ కూతురు పుట్టింది. ఇప్పటికే ఆలస్యమయింది. ఏడీ? ఎక్కడ సుందరమూర్తి? అతన్తో ఇపుడు మాట్లాడాలి నేను" అంటూ సుందరమూర్తిని వెతకడానికి వెళ్ళాడు దశరథం.

"చూడు భాగ్యా...!" అనునయంగా పిల్చింది కౌసల్య.

"అయ్యో వదినా...! నేనేమని చెప్పేది? ఆయన కొడుకుని కోరుకుంటే నేను దాన్ని కన్నాను...ఇప్పటికే ఇద్దరున్నారు నా ప్రాణానికి. ఇపుడిది కూడా తోడయింది. వీళ్ళందర్నీ తీసుకుని నేను ఏ గంగలోనైనా దూకేస్తే పీడా విరగడయిపోతుంది. ఆయనకి కూడా మనశ్శాంతిగా ఉంటుంది. పాపిష్టిదాన్ని...ఆయనకి ఇప్పటికే ఎన్నో సమస్యలున్నాయి. నేను ఇంకా మరో సమస్య కాదల్చుకోలేదు" అంటూ బావురుమంది భాగ్యం.

"నిన్ను చూస్తుంటే జాలేస్తోంది భాగ్యా...! నువ్వు, నీ భర్తా ఈ రోజు గురించే ఆలోచిస్తున్నారు గానీ రేపటి గురించి మీ ఇద్దరిలో ఏమాత్రం ఆలోచన లేదు. పుట్టిన వాళ్ళని సరిగ్గా పెంచడానికి దిక్కులేదు గానీ కొడుకు పుడితే పండగ చేసుకుందామనా...ఎన్నాళ్ళిలా ఆత్మవంచన చేసుకుంటావ్ నువ్వు? నీకసలు ఏమన్నా బుద్ధి, జ్ఞానం వున్నాయా? ఈ పిల్లలకి రోజుకి రెండు పూటలూ తిండి పెట్టి ఎన్నాళ్ళయింది? వాళ్ళ అవసరాలూ, అలవాట్లూ ఏమైనా పట్టించుకున్నావా? అసలు సంసారం అంటే ఏమనుకుంటున్నారు మీ ఆలుమగలు? ఆయనగారు తన జీతం డబ్బుల్ని తాగడానికి ఖర్చు పెడుతూ, నీవేమో ఆయన్ని సంతృప్తి పరుస్తూ జీవితాల్ని వెల్లబుచ్చుతున్నారు. ఇదేనా సంసారం అంటే? అదే నిజమయితే ఈ రోజున మీ ఈ పరిస్థితికి బాధ్యులు మీరిద్దరే. ఇప్పటికైనా కళ్ళు తెరువు. మీ వారిని నిలదీయడం నేర్చుకో. ఆయన చెప్పే కాకమ్మ కబుర్లు వింటూ గంగిరెద్దులా తలాడించకు. పిల్లల్ని కనడమే కాదు వాళ్ళ పెంపకం, పోషణ చదువు సంధ్యలు ముద్దు ముచ్చట్లు అన్నీ పట్టించుకొమ్మని అతనికి చెప్పు" అంది కౌసల్య.

భాగ్యం "నిజమే సుమీ!" అంటూ ఆలోచనలో పడింది. భాగ్యం చదివింది ఇంటర్ వరకే. ఆమె అన్నింటికీ కూడా భర్త మీదే ఆధారపడుతోంది. కాబట్టి అతనికి ఇబ్బంది కల్గించే పని ఏదీ చెయ్యదు. ఒక విధంగా చెప్పాలంటే అతనికి అనుకూలమైన పన్లు చేసి పెట్టడమే తన కర్తవ్యం అనుకుంటుంది. అలాగని ఆమె తన వ్యక్తిత్వాన్ని పణంగా పెట్టి తన భర్త అడిగిన ప్రతి పని చేసి పెడ్తుంటే ఇది తగదని ఎవరైనా అంటే స్వాభిమానం ముంచెత్తుకొచ్చే గుణం కూడా వుంది ఆమెలో. ఎనిమిదో తరగతి వరకే చదువుకున్న కౌసల్య భాగ్యంలోని ఆ స్వాభిమానాన్ని గ్రహించగలిగింది. ఆమె తను ఇది వరకు చెప్పిన ఉపోద్ఘాతాన్ని ఒక చెవితో విని మరో

## సంగీతకు భలే ఛాన్సులు

జె.డి చక్రవర్తి సరసన 'నవ్వుతూ బతకాలిరా'లో హీరోయిన్‌గా నటించిన సంగీతకు ఆలస్యంగా భలే ఛాన్సులు వస్తున్నాయి. 'ఖడ్గం' చిత్రం హిట్ అవడంతో సంగీతకు హీరోయిన్‌గా డిమాండ్ పెరిగింది. 'పెళ్ళాం ఊరెళితే' 'ఈ అబ్బాయి చాలా మంచోడు' చిత్రాల్లో కూడా సంగీత హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం ఈ భామ రాజశేఖర్‌తో నటిస్తోంది.



చెవితో వదిలేస్తుందని కూడా కౌసల్యకి తెలుసు. కానీ చూస్తూ చూస్తూ ఆ అమాయకురాలు తన సంసారాన్ని తన చేజేతులా నాశనం చేసుకుంటుంటే చూస్తూ ఉండడం సహించలేకపోయింది. అందుకే భాగ్యంకు ఒక కుట్టు మిషన్ కొనుక్కోవడానికి సహాయపడింది కౌసల్య.

కౌసల్య భర్త దశరథం ఆమెకి తగినంత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కల్గించాడు. నిజానికి అతడు కూడా పెద్దగా చదువుకోలేదు. కానీ జీవితం పట్ల సరైన అవగాహన కల్గినవాడు. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు కాబట్టి తన భార్యకు స్వతంత్ర్యంగా బ్రతికేందుకు తద్వారా తన వ్యక్తిత్వానికి కాపాడుకునే వీలు కల్పించాడు. ఆమె కుట్టు మిషన్‌తో చిన్న టైలరింగ్ ఇనిస్టిట్యూట్ తెరిచింది. భర్త ప్రోత్సాహం ఆమెకి ఎప్పుడూ వుండేది. వాళ్ళకి అమృత తర్వాత రెండేళ్ళకి ఆకాశ్ పుట్టాడు. అక్కడితో సరికానిచ్చారు ఆ దంపతులు. ఇక్కడ సుందరమూర్తి దంపతులు పట్టు వదలకుండా కొడుకు కోసం మరోసారి విఫలయత్నానికి శ్రీకారం చుట్టారు.

దశరథం ఎన్నిమార్లు చెప్పినా సుందరమూర్తి తన ప్రవర్తనని మానుకోలేదు. భాగ్యం తన కుట్టు మిషన్‌తో తన ఇరుగుపొరుగు ఆడవాళ్ళకి లంగాలు, జాకెట్లు కుట్టి పెడుతూ అంతో ఇంతో సంపాదిస్తోంది. ఆ డబ్బుని దశరథం దగ్గర దాచసాగింది.

దశరథం తన పాన్‌షాప్ వ్యాపారంలో అభివృద్ధి చెంది స్వంతంగా ఇల్లు కట్టుకున్నాడు.

కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి.

* * *

ఒక రోజున -

దశరథం, కౌసల్య, పిల్లలు అమృత ఆకాశ్‌లను తీసుకుని సాయంత్రం షికారుకి బయల్దేరుతుండగా వచ్చింది చంచల్ పరుగెత్తుకుంటూ.

"అంకుల్! ఆంటీ!! త్వరగా రండి... డాడీ మమ్మీని కొడుతున్నాడు" అంది చంచల్ ఒగర్చుకుంటూ.

"అయ్యో! ఎందుకు కొడుతున్నాడమ్మా?" కంగారుగా అడిగాడు దశరథం చంచల్‌ని దగ్గరకి రమ్మంటూ.

"మరేమో డాడీ మమ్మీని డబ్బులడిగాడు. మమ్మీయేమో తన దగ్గర డబ్బులు లేవంది. అపుడు డాడీ మమ్మీని షాపుకి వెళ్ళి మందు బాటిల్ తీసుకు రమ్మన్నాడు. మమ్మీ వెళ్ళనంది. అపుడు డాడీ మమ్మీని తిట్టడం మొదలుపెట్టి జుట్టు లాగుతున్నాడు..." అంటూ చంచల్ బోరుమంటూ ఏడ్చింది.

"అయ్యయ్యో! ఏంటండీ ఈ విపరీతం...? పదండి మనం వెళ్ళి వెంటనే అడుగుదాం ఆయనగారిని!" అంది కౌసల్య.

"సరే...పిల్లలూ! మీరివాళ ఇంట్లోనే వుండి హోంవర్క్ చేసుకోండి. మనం రేపు వెళ్దాం బయటికి. ఇపుడు మమ్మీ నేను చంచల్ వాళ్ళింటికి వెళ్తొస్తాం" అన్నాడు దశరథం.

"అలాగే డాడీ! చంచల్! నువ్వేడవకు. మా డాడీ వస్తున్నారుగా, మీ డాడీని మీ మమ్మీని కొట్టొద్దని చెప్తారులే" అంది అమృత చంచల్‌ని ఓదారుస్తూ.

"చంచల్! పదరా!" అంటూ దశరథం కౌసల్యలు సుందరమూర్తి వాళ్ళింటికి వెళ్లారు.

వాళ్ళు అక్కడికి చేరుసరికి సుందరమూర్తి భాగ్యం లెంపలు వాయిస్తున్నాడు. భాగ్యం మౌనంగా ఏడుస్తోంది. దశరథం విసురుగా వెళ్ళి సుందరమూర్తిని చెయ్యట్టుకుని వెనక్కి లాగాడు. సుందరమూర్తి బిత్తరపోతూ వెనక్కి తిరిగి చూశాడు.

"ఓ దశరథం గారూ...! మీరా? ఎందుకొచ్చారు?" విసుగ్గా అడిగాడు.

"తమరు తమ ప్రతాపాన్ని ఒక ఆడదాని మీద చూపిస్తున్నారని తెల్సి ఆపడానికి వచ్చాను...!" కటువుగా అన్నాడు దశరథం.

"నేను ఏ ఆడదాని మీదో నా ప్రతాపం చూపించడం లేదు. నా భార్యను మాత్రమే కొడుతున్నాను. ఏం తప్పా?...నా భార్య నా ఇష్టం...అడగడానికి నువ్వెవడివో?" నిలదీశాడు సుందరమూర్తి.

"సాటి మనిషిని. నవ్వు నీ భార్యని కొట్టడం సబబు కాదని చెబుతున్నాను. నా మాట విను..." కఠినంగా అన్నాడు దశరథం.


"నా భార్యని కొట్టొద్దని చెప్పడానికి నువ్వెవడివి? నీకు నాకు సంబంధం ఏంటి?" అరిచాడు సుందరమూర్తి.

"భేష్...సుందరమూర్తి! నువ్వు మనిషివని తలచి నీలో ఇంకా మానవత్వం ఉందని నమ్మి నీకు హితబోధ చెయ్యాలని అనుకునేవాడ్ని. కానీ సాటి మనిషికి మనకు మానవత్వం అనే సంబంధం ఉంటుందని, అదే మనుషులందర్నీ ఒకటిగా కలిపి నడిపిస్తుందని తెలీని నీకు బుద్ధి చెప్పాలనుకోవడం నాదే బుద్ధి తక్కువ! అమ్మా! చెల్లామ్మా! నువ్విక్కడ ఉంటే నీకే ప్రమాదమయినా వాటిల్లవచ్చు. నేను నీ స్వంత అన్నను కాకపోయినా నీవు మా ఇంటి ఆడపడచుగా నీకెప్పుడూ అధికారం వుంటుంది. నీ ఇంటికి రావడానికి ఇంతకన్నా నేనేం చెప్పలేనమ్మా..."బాధగా అన్నాడు దశరథం.

అక్కడ్నుంచి విసుగ్గా బయటికి వెళ్ళిపోయాడు సుందరమూర్తి.

"అన్నయ్యగారూ...మీరేం గాభరా పడకండి! ఈ మనిషి నన్నేం చెయ్యడు. కనీసం చంపడు. ఎందుకంటే ఈ పిల్లల్ని ఈ నల్గురు పిల్లల్ని ఒంటరిగా పెంచడం ఆయన వల్ల కాదు...అందుకే నన్ను చంపడు" అంది భాగ్యం ఏడుస్తూ. నల్గురు కూతుళ్ళు చంచల్, శీతల్, నిర్మల్, కోమల్ తల్లిని తమ చేతుల్తో చుట్టుముట్టి తల్లి ఏడ్పుతో శ్రుతి కలిపారు.

"ఎంత వెర్రి దానివి భాగ్యం! నిన్ను చంపాక ఈ పిల్లల్ని సాకడం కష్టం కాబట్టి తను ఆ పని చెయ్యడని ఎంత మూర్ఖంగా ఆలోచిస్తున్నావ్? నిన్ను ఈ లోకంలో లేకుండా చేశాక అతను జైల్లో



అయినా ఉంటాడు లేదా మరెటయినా వెళ్తాడు. అపుడు నీ పిల్లల బాగోగులు ఎవరు చూస్తారు?" అంది కౌసల్య.

కౌసల్య మాటలకు నిస్తేజంగా చూడ్డం మినహా మరేమీ చెయ్యలేకపోయింది భాగ్యం. దశరథం దంపతులు భాగ్యంను పిల్లల్ని తీసుకుని తమ ఇంటికి తీసుకువచ్చారు. సుందరమూర్తి ఇంటికి తాళం వేశారు.

మరుసటి రోజే దశరథం సుందరమూర్తి పన్జేసే కలక్టరేట్ కార్యాలయానికి వెళ్ళి అతని భార్య భాగ్యం పడే కష్టాల్ని వివరించాడు. స్వయంగా భాగ్యం కూడా వెళ్ళి తన బాధల్ని వివరించింది. జీతం డబ్బులు ఇంటికి ఛెందకుండా సుందరమూర్తి తన తాగుడుకు ఖర్చు చేస్తున్నారని తెల్సి అధికారులు సంప్రతింపులు జరిపి సుందరమూర్తి నెల వారి జీతాన్ని అతని భార్య భాగ్యం మాత్రమే తీసుకొనబడే నియమాన్ని అమలు పరిచారు.

సుందరమూర్తికి ఈ వ్యవహారం మింగుడు పడలేదు. చిర్రెత్తుకొచ్చి ఉద్యోగానికి రాజీనామా చేసినా ఇంక పట్టించుకునే నాథుడే మిగలడు. చివరికి సుందరమూర్తి రాజీకొచ్చేశాడు. ఇదివరకు తాముంటున్న ఇల్లు అద్దె కొంపే అక్కడ్నుంచి భాగ్యం తన పిల్లల్ని తీసుకుని దశరథం వాళ్ళ ప్రక్క పోర్షనులోకే అద్దెకి దిగింది. తాగుడు మాట దేవుడెరుగు, పూటకింత తిండి పెట్టేవాళ్ళు కూడా కరువై సుందరమూర్తి భార్య దగ్గరికి వచ్చాడు.

భాగ్యానికి ఇది ఊహించని గెలుపుగా అనిపించింది. ఇన్నాళ్ళ బానిసత్వానికి, వ్యక్తిత్వ రహిత జీవితానికి తెరపడింది. ఆమెలోని స్వాభిమానం బుసలు కొట్టింది. భర్తపై కనికరం చూపడానికి నిరాకరించింది.

సుందరమూర్తి కాళ్ళ బేరానికి వచ్చాడు. సిగ్గు విడిచి భార్య కాళ్ళు పట్టుకున్నాడు. "నువ్వు నా ఇంటి దేవతవి భాగ్యం... నన్ను కనికరించు" బావురుమన్నాడు.

"నీ ఇంటి దేవతా?...పొరబాటు...నా ఇంటికి నా పిల్లలకి మాత్రమే తోడును నీడను. అసలు నీకు ఇల్లనేది ఎక్కడిది?" హేళనగా అంది భాగ్యం.

"భాగ్యం...చచ్చిన పామును ఇంకా ఎందుకు చంపుతావ్? నేను నీ అదుపాజ్ఞలలోనే వుంటాను. మన పిల్లల గురించైనా ఆలోచించు...!" ఆశగా చూస్తూ అడిగాడు సుందరమూర్తి.

"నా పిల్లల గురించి నేనే ఆలోచిస్తాను...అందుకు నీ అవసరం లేదు" కఠిన శిలగా మారింది భాగ్యం.

అంతలో పిల్లలు చంచల్, శీతల్, నిర్మల్,

## కైకూలు
*(కదంబపర్వం)*

**చూ**పు వాలుకొదిగి
రెప్ప తలుపు పడనీదు
మొగతనరు

ఉవిద ఊర్పు
తీగలో
చిత్రవీణ మోగింది

పరిమళాల పైటతో
ప్రాయంగా
మొగ్గ రేకు

ఎద కమ్మని ఎలమే
చిగురు పెదవి చాలు మీద
చిరునవ్వుల చిరునామా

చుక్క పూలు చల్లుకున్న
నీలి సేల చదర మీద
ఒత్తిగిలిన నెల(త)వంపు

- సాంధ్యశ్రీ

కోమల్ నల్గురూ డాడీని గమనించి సంతోషంగా వెళ్ళి వాటేసుకున్నారు. "డాడీ!"

"హేయ్! డాడీ వచ్చేశాడు..." అంటూ కేరింతలు కొడుతూ సుందరమూర్తి చుట్టూ ఆడుతుంటే సుందరమూర్తి తన భార్య వంక ఆశగా చూశాడు.

భాగ్యానికి సుందరమూర్తి కళ్ళల్లో పశ్చాత్తాపం కనిపించింది. తన పిల్లల మనసుల్లో సంతోషం కనిపించింది. ఆమెకు అర్థమయింది- పిల్లలు తనతో పాటు అతన్ని కూడా కోరుకుంటున్నారని.

చిన్నగా నవ్వింది భాగ్యం. ఆమె నవ్వుని చూసిన సుందరమూర్తి ఆనందానికి అవధుల్లేవు. పిల్లలు నలుగురినీ ఒక్కొక్కర్నే ఎత్తి గిరగిరా తిప్పుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. తన భార్య తన పునరాగమనాన్ని అంగీకరించడం అతనికి ఎక్కడలేని ఆనందం పుట్టుకొచ్చేసింది.

ఈ అలికిడికి ప్రక్క పోర్షన్లోంచి దశరథం కౌసల్యలు బయటికి వచ్చి ఆ దృశ్యాన్ని చూసి కొంచెం ఆశ్చర్యపోయారు. తరువాత వాళ్ళకి సుందరమూర్తి మారిపోయాడని తెలిసి చాలా సంతోషించారు.

"చూశావా భాగ్యం? దేవుడు నీ మొర ఆలకించాడు. జీవితం నిన్ను మళ్ళీ పలకరించడానికి వస్తోంది! మీ వారు మారిపోయారు. మీ జీవితాల్లో ఇకపై చీకటి తెరలు అలుముకోవులే!" అంది కౌసల్య భాగ్యంను అభినందిస్తూ.

మౌనంగా నవ్వింది భాగ్యం. దశరథం దంపతులకి తన కష్టకాలంలో తనకు అడుగడుగునా సహాయపడినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

* * *

రాత్రి పదయింది.

దశరథం దంపతులు వాళ్ళ పిల్లలు పడుకున్నారు.

భాగ్యం తన పిల్లల్ని పడుకోబెట్టి ముందు రూంలోకి వచ్చింది. సుందరమూర్తి ఆ రోజు సాయంత్రం ఐదింటికి బయటికెళ్ళాడు. కుట్టు మిషన్పై ఎవరో కస్టమర్ది జాకెట్టు కుడ్తోంది భాగ్యం.

టైం పన్నెండయింది. భాగ్యం కుట్టు మిషన్ పని చేస్తూనే వుంది. అపుడు తలుపు అలికిడి అయింది. తలెత్తి చూసింది భాగ్యం. సుందరమూర్తి వస్తున్నాడు తూలుకుంటూ. భాగ్యం కుడుతున్న జాకెట్లు పూర్తయ్యాయి. కుట్టు మిషన్పై కవర్ వేసింది భాగ్యం.

"ష్...షారీ...! బా...గ్...యం...! మళ్ళీ మనం కల్సుకున్నామని ఖుషీగా ఒక్క...టి....ఒక్క....టె బాటిల్ పట్టించి వస్తు...న్నా!" అంటూ జారగిలబడ్డాడు సుందరమూర్తి.

"చూడు...! నిన్ను ఇంట్లోకి రానిచ్చింది నీ మీద జాలేసో, లేక నువ్వు లేకపోతే నేను, నా పిల్లలు ఏమయిపోతామనో కాదురా...! నువ్వు బ్రతికినంత కాలం నాకు నా పిల్లలకు మగదిక్కుగా ఇంట్లో పడి వుంటావని మాత్రమే నిన్ను ఇంట్లోకి రానిచ్చాను. ఇన్నాళ్ళూ నా అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని నన్ను బ్లాక్మెయిల్ చేశావు. ఇక నుంచి నీకు భార్యగా నటిస్తూనే నిన్ను నేను బ్లాక్మెయిల్ చేస్తాను. నా ఇంట్లో నీ స్థానం ఏంటో తెల్సా...? దశరథం అన్నయ్యగారు తన కొత్తింటి ముందు వేలాడదీసిన దిష్టిబొమ్మను చూశావా? అదే నీ స్థానం...! ఆ దిష్టిబొమ్మను ఇరుగు పొరుగు వారి దృష్టి మరల్చడానికే పెట్టారు. నువ్వు ఉండడం వల్ల కూడా అదే జరుగుతుంది" అంటూ భాగ్యం పిల్లల రూంలోకెళ్ళి తలుపేసుకుంది.

పాపం దిష్టిబొమ్మకి...సారీ...సుందరమూర్తికి దిమ్మ రేగిపోయింది.